# ఆంధ్రప్రదేశ్ ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా

## ట్రావెల్ కన్సేషన్-LEAVE TRAVEL CONCESSION-LTC

**పరిచయం:**

ప్రభుత్వ ఉద్యోగి సెలవు పై అతని కుటుంబముతో కలిసి ఉద్యోగ ప్రదేశము నుండి స్వస్థలము నకు గాని,రాష్ట్రములో ఏ ప్రదేశానికైన గాని వెళ్ళి వచ్చుటకు అగు ప్రయణ ఖర్చులను చెల్లించుటనే- ట్రావెల్ కన్సేషన్-LEVE TRAVEL CONCESSION-LTC అంటారు.సర్వీసు మొత్తములో ఒకసారి బ్లా కు పీరియడ్ లోని చివరి రెండు సంవత్సరాలలో దేశము లోని ఏ ప్రదేశానికైనా వెళ్ళి వచ్చుటకు అనుమతించబడినది. దీని పూర్తి వివరాలు మరియు టి ఎ రేట్ల కొరకు జీవోలు జీవొ నం.151,జీనం.129,జీవొ నం.98 లు చూడగలరు.ఈ జీవోల కొరకు మన www.utfrr.com నందు చూడగలరు.ఇతర వివరలకు మీ జిల్లా యుటిఎఫ్ ఆఫీసు నందు సంప్రదించగలరు

**నిబంధనలు** **1.అర్హత**:-5 సం.రాల కనీస సర్వీసు గల టెంపరరి ఉధొగులతో సహా అర్హులు

**2.స్వస్థలం(HOME TOWN):-** ఉద్యోగి జన్మస్థలం లేదా అతని తల్లి తండ్రులు,దగ్గర బందువులు నివసించు స్థలం లేదా ఉద్యోగి స్థిరాస్థి కలిగి ఉన్న స్థలంఉద్యోగములో చెరకముందు నివాసమున్న స్థలం స్వస్థలముగా పరిగణించబడుతుంది. ఉద్యోగి తాను మొదట సారిగ ఎల్ టి సి వాడుకొనె ముందు స్వస్థలము ధ్రువీకరిస్తూ నిర్నీత ఫారములో డిక్లరేషన్ ఇవ్వాలిదానిని కంట్రోలింగ్ అధికారి అప్రూవ్ చేసి కార్యలయాధిపతి కి పమ్పిస్తే,వారు దానిని సర్వీసు రిజిస్టర్ లో నమోదు చేస్తారు ఎం.ఇ.వో/ప్రధానోపాధ్యాయులకు డి.ఇ ఒ నమోదు చేస్తారుఈ డిక్లరేషన్ మొత్తంలో ఒకసారి మార్చుకోవచ్చు.

**3.కుటుంబం:-** టి ఎ నిబంధనలలో నిర్వచించబడిన కుటుంబమే దీనికి కూడ వర్తిస్తు ంది.ఉద్యోగి అతని కుటుంబం వేర్వేరుగా గాని కలిసి గాని ఎల్ టి సి వడుకోవచ్చును.భార్య,భర్త కలిసి వాడుకొనేటప్పుడు ఒక్కరే ఎల్ టి సి క్లయిం చెయ్యుటకు అర్హులు.కుటుంబం సభ్యులు ఒక బ్లా కు పీరియడ్ లో ఒక సారి మాత్రమే ఎల్ టి సి కి అర్హులుఈ సౌకర్యం సంతానము లో ఇద్దరికే పరిమితం చేయబడినది

**4.బ్లా కు పీరియడ్**ప్రతి నాలుగు సంవత్సరాల కాలం ఒక బ్లా కు పీరియడ్ గా పరిగనించబడుతుంది.మొదటి రెండు సంవత్సరాల నందు స్వస్థలం పోవుటకు.తదుపరి రెండు సంవత్సరాల కాలం లో రాష్ట్రం లో ఏ ప్రదేశమునకు గాని .లేదా హోం టౌన్ నకు గాని,సర్వీసు మొత్తం లో ఒక సారి దేశములో ఏ ప్రదెశానికైనా వెళ్లి వచ్చుటకు ఎల్ టి సి వినియొగించుకోవచ్చు

**5.తీసుకోవలసిన సెలవు:**క్యాజవల్ సెలవు గాని,లేక అర్హత గల ఏ ఇతర సెలవు గాని పెట్టుకొని వెళ్ళాలి.ప్రభుత్వ సెలవు దినాలతో కలిపిగాని,కలపకుండాగాని వినియొగించుకోవచ్చు.కాని కేవలం ప్రభుత్వ సెలవులలో మాత్రమే వినియొగించు కోవడానికి వీలులేదు.

**6.అడ్వాన్స్:** ఎల్ టి సి పై వెళ్లి వచ్చుటకు గాను అంచనా వేయబడిన మొత్తం ఖర్చులో 80 శాతం వరకు అడ్వాన్స్ పొందవచ్చును.మిగిలినది ప్రయాణం పూర్తి చేసివచ్చి ఫైనల్ బిల్ సమర్పించిన తరువాత చెల్లిస్తారు

www.utfrr.com

**7.చెల్లించబడే మొత్తం:** మొదటి 2 సం.లలో స్వస్థలమునకు వెళ్లినప్పుడు గాని రెండవ బ్లా కు పీరియడ్ లో రాష్ట్రం లోని ఏ చోటుకైనను వెళ్లినప్పుడు గాని పూర్తి దూరమునకు చెల్లింపు ఉండును.ఇతర రాష్ట్రములలో స్వస్థలము గలవారు ఉద్యోగము చేయు స్థలము నుండి మన రాష్ట్ర సరిహద్దు వరకు గల దూరమునకు మాత్రమేచెల్లింపు ఉంటుంది రైలు మార్గము నుండి ,ఏ ఇతర వాహనము పై ప్రయాణించినను ,దగ్గరి రైలు మార్గము ద్వార ప్రయాణం చేసినప్పుడు అయ్యే చార్జీలను చెల్లిస్తారురైలు మార్గము లేనిచో బస్సు(అర్హతను బట్టి డీలక్స్ సర్వీసు వరకు)చార్జీలను చెల్లిస్తారుదేశం లోని ఏ ప్రదేశానికైనా వెళ్లే సంధర్బంలో ప్రయాణ దూరం 3500Km,క్లైం మొత్తం రూ.12000/- గరిష్టంగా అనుమతిస్తారు

**8.క్లెయిం చేయుట** ఎల్ టి సి మొత్తం ను క్లెయిం చెయునప్పుడు టి ఎ బిల్లు నకు టిక్కెట్లను గాని క్యాష్ రశీదు గాని ,బస్సు టిక్కెట్లు గాని జతపరచవలెనుతిరుగు ప్రయాణం పూర్తి అయిన 30 రోజుల లోగా బిల్లు ను పంపుకోవాలిలేనిచో 15% కోత విధించబడుతుంది.ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఎం ఇ వో, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ,ప్రధానోపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులకు ఉప విద్యాధికారి మంజూరు అధికారిగా ఉంటారు

| Grade | Scale | ON TOUR | | | | |
|---|---|---|---|---|---|---|
| | | DA | | LODGING CHARGE | | |
| | | Within State | Outside State | Hyd, Secund Towns | Metropolitan Cities | Other All Towns |
| I | 25600-50560 and Above | 300 | 400 | 750 | 875 | 500 |
| II | 13660-38570 to 23650-49360 | 200 | 300 | 450 | 525 | 300 |
| III | All Other Employees | 150 | 200 | 300 | 350 | 200 |

- స్కేలు బట్టి ఉద్యోగులు గ్రేడులుగా విభజించబడ్డారు
- టి ఎ చెల్లించుటకు ఉద్యోగి పోస్ట్ యొక్క ఒరిజినల్ స్కేల్ మాత్రమే పరిగణలోకి తీరుకుంటారు
- 6/12//18/24 స్కేళ్లు పరిగణలోకి తీసుకోబడవు
- ప్రధాన కేంద్రం నుండి బయలు దేరిన తదుపరి 12 గంటలు,ఆపై కాలనికి పూర్తి డిఎ ,ఆరు గంటలపైన,12 గంటల లోపు సగము డిఎ ఇస్తారుఆరు గంటలు తగ్గితే డిఎ రాదు
- రాష్ట్రం లో విశాఖపట్నం,విజయవాడ,తిరుపతి,వరంగల్,హైదరబాద్ పట్టణాలలో మకాం చేసిన వారికి లాడ్జింగ్ చర్జిలు పై రేట్ల ప్రకారం ఇస్తారు కాని డిఎ 25% తగ్గిస్తారు
- రాష్ట్రేతర ప్రాంతాలలో ఆయ రేట్ల ప్రకారం ఆ పట్టణ తరగతి లాడ్జింగ్ చార్జిలు చెల్లిస్తారువారికి కూడ డిఎ 25% తగ్గిస్తారు
- మొదటి తరగతి రైలు ప్రయాణముకు అర్హత గలవారు ఎసి చైర్ కార్,ఎసి టూటైర్ స్లీపర్ లేద ఎసి త్రీ టైర్ స్లీపర్ లోనైన ప్రయాణం చేయవచ్చు.
- ఢిల్లీ మరియు రాష్ట్రేతర ప్రాంతాలలో మకాం చెసినప్పుడు టాక్సీ లేక ఆటో చార్జి రైల్వే స్టేషన్ నుండి బస చెయ్యు స్థలంనకు రాను పోను ఇవ్వబడును.
- స్వంత మొటార్ కార్ కు ప్రతీ కిలోమీటర్ కు 10 రూ. మైలేజి అలవెన్సు ఇవ్వబడును
- 8km నుండి 32kmవరకు ప్రయాణం చెయ్యు వారికి పై రేటు ప్రకారం మైలేజి ఒక రోజు డిఎ కు మించకుండా ఇవ్వబడును